మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :325 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 25-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ఉగ్రదాడికి నిరసనగా క్యాండీల్ ర్యాలీ



హైదరాబాద్: జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు అసువులు బాశారు. ఈ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. ఉగ్రదాడికి నిరసనగా ఇవాళ(గురువారం) సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీ చేపట్టనున్నారు. ఉగ్రదాడులు, ప్రస్తుతం అక్కడి పర్యాటకుల పరిస్థితి, పరిణామాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్‌లతో చర్చించారు. సాయంత్రం నిర్వహించ తలపెట్టిన కొవ్వొత్తుల ర్యాలీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షిస్తున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ తీయనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారు.కాగా.. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఇవాళ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం(%జఔజ%) ప్రారంభమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతుంది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ప్రత్యేక సమావేశాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మృతులకు ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, సల్మాన్ కుర్షిద్, అంబికా సోనీ, ఇతర సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తతల వేళ భారత నేవీ సాహసం..

పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ %-% పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తున్న వేళ, భారతదేశం సాహసోపేత ప్రయోగం చేసింది. ఏప్రిల్ 24 గురువారం నాడు భారత నావికాదళానికి చెందిన పూర్తి స్వదేశీ యుద్ధనౌక %×చీూ% సూరత్ క్షిపణిని అరేబియా సముద్రంలోని లక్ష్యంపై విజయవంతంగా ప్రయోగించింది. సముద్ర-స్కిమ్మింగ్ లక్ష్యాన్ని ఛేధించింది. ఈ పరీక్ష భారత నావికాదళం వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, ఆత్మనిర్భర్ భారత్ ప్రచారం వైపు మరో బలమైన అడుగు పటినట్లైంది.

సూరత్ అనేది భారత నావికాదళంతాజా గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక. ఇది పూర్తిగా భారతదేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధ నౌక. ఈ నౌకలో ఆధునిక ఆయుధాలు, సెన్సార్లు అమర్చబడి ఉన్నాయి. ప్రత్యక్ష కార్యాచరణ పరిస్థితుల్లో లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేధించడం ద్వారా ఇది తన సామర్థ్యాలను ప్రదర్శించింది. ఈ విజయంపై నావికాదళం కీలక ప్రకటన చేసింది. 'మన సముద్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో భారత నావికాదళం నిబద్ధత, స్వావలంబనకు ఇది నిదర్శనం' అని పేర్కొంది.



## భూ భారతి చట్టంతో రైతులకు న్యాయం



సిద్దిపేట జిల్లా: భూ లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా భూ భారతి చట్టం తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 30 సంవత్సరాల క్రితం అమ్మిన భూమి ధరణిలో మళ్లీ పాత యజమాని పేరుతో వచ్చిందని..దీంతో పంచాయతీలు, గొడవలు మొదలయ్యాయని అన్నారు. భూమి రక్షణం కోసం భూ భారతి చట్టం తెచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ(గురువారం) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గ్రామాల్లో భూముల పేరు మీద పంచాయతీలు ఉండద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సొంత కుటుంబాల్లోనే భూ పంచాయతీలు అవుతున్నాయని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని.. వాటిని అభివృద్ధికి వాడుకోవాలని సూచించారు. భూ భారతిలో గౌరవెల్లి , దేవాదుల ఏ ప్రాంతం కిందకు వస్తుందో స్పష్టంగా వివరాలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనే గౌరవెల్లి కాల్వల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ధరణి ద్వారా చాలామంది రైతులకు నష్టం జరిగిందని అన్నారు. అలాంటి తప్పు 2లో

## రేవంత్ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం.. కేటీఆర్ విసుర్లు



హైదరాబాద్: పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమే కాదు.. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మగాంధీ కన్నకలలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (%ఖు=%) వెల్లడించారు. 'ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్న... మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణంపోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన సందర్భమిది' అని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. సమైక్యపాలనలో దశాబ్దాలపాటు దగాపడ్డ పల్లెలను.. దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం, అనితర సాధ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అభివర్ణించారు.సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివిల్లైందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారిందని కొనియాడారు. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని పరిస్థితి ఉందని చెప్పారు. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇళ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురుగు కాల్వల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం చూపామని అన్నారు. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతన లేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామస్వరాజ్యంలో ఓ స్వర్ణయుగమని తెలిపారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి గ్రామాన్ని మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చారని.. ఇది కేసీఆర్ విజన్ అని మాజీ మంత్రి కేటీఆర్ ఉద్ఘాటించారు.

## ఉగ్రదాడి.. బీజేపీ ఐటీ సెల్‌పై కేసు నమోదు!



కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్ళినప్పుడల్లా కశ్మీర్‌లో ఉగ్ర దాడి జరుగుతుందని కర్ణాటక బిజెపి ఐటీ సెల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ విషయంలో కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) లా అండ్ హ్యూమన్ రైట్స్ యూనిట్ అధ్యక్షుడు సి.ఎం. ధనంజయ ఫిర్యాదు చేశారు, ఈ ఫిర్యాదు ఆధారంగా, బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో బిజెపి ఐటీ సెల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉ 2లో

## నగరంలో.. భానుడి భగభగలు

హైదరాబాద్ సిటీ: భానుడి భగ.. భగలతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గత రెండు రోజు లుగా నగరంలో పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదు కాగా, బుధవారం మలక్‌పేట ముసారాం బాగ్, బోయిన్‌పల్లి, ఉప్పల్‌ప్రాంతాల్లో 42.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మియాపూర్, అత్తాపూర్, నాచారం, వినాయకనగర్, బాలాజీనగర్ ప్రాంతాల్లో 42 డిగ్రీలు... అంబర్‌పేట, మెహిదీపట్నం, ముషీరాబాద్, న్యూమెట్టుగూడ ప్రాంతాల్లో 41.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం వడగాలులు వీచడంతో ప్రధాన రహదారులపై వాహనాల సంఖ్య సగానికిపై తగ్గిపోయింది. ఉదయం 9 గంటల నుంచే ఉ క్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఏప్రిల్ 30 నాటికి ఉష్ణోగ్రతలు 1-2 డిగ్రీలు పెరిగే అవకాశముంటుందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు 27.2 డిగ్రీల వరకు నమోదవుతుండటంతో వేడిగాలుల ప్రభావం రాత్రిళ్లు కొనసాగుతుంది. కాగా, గతేడాది ఏప్రిల్ 23న గ్రేటర్ లోని పలు ప్రాంతాల్లో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## భూ భారతి చట్టంతో రైతులకు న్యాయం

జరగవద్దనే భూ భారతి వచ్చిందని.. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భూ శిస్తు ఉంటే తమ భూమి అనేది తెలుస్తుందని.. కొంతమంది రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. భూమిపై అవగాహన ఉన్నవారి సలహాలు, సూచనలు కూడా స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మండల మహిళా సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక



నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 24 )
నాగారం మండలం మహిళా సమాఖ్య నూతన పాలకవర్గాన్ని గురువారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా కే ఉమ, ఉపాధ్యక్షురాలుగా పేరాల సునీత కార్యదర్శులు ఆకారపు శారద, సంయుక్త కార్యదర్శిగా వద్దే జయమ్మ,కోశాధికారిగా మల్లెపాక ఉప్పలమ్మ లను మండల సమాఖ్య ఈసి మెంబర్లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి,సిసి గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లో ఆందోళన చెందుతున్న రైతులు

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :
తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్ల సందర్శించటం జరిగినది ఐకెపి సెంటర్లు ధాన్యం పోసి నేటికీ నెలరోజులు కావస్తున్న ఇప్పటివరకు కాంటాలు కాకపోవడం కాంటాలు పెట్టిన ధాన్యం ఎగుమతులు కాకపోవటం ఐకెపి సెంటర్లలో రైతులకు కనీస మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది రైతుకు ఎలాంటి ఖర్చు లేకుండా ఐకెపి సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ అధికారులు ప్రకటన చేస్తున్నారు కానీ ఐకెపి సెంటర్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు ఖర్చు 48 రూపాయలు లారీ ఎగుమతి చేస్తే రెండు రూపాయలు వీటితోపాటు తాలు తేమ పేరుతో ఒక కిలో 200 గ్రాములు తరుగు తీస్తున్నారు ఒక కిట్టా కి రైతుకు 60 రూపాయలు ఖర్చు వస్తుంది వీటితోపా టు కోపరేట్ సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకాడ దిగుమతి చేస్తే బస్తా కి ఎనిమిది రూపాయలు కట్ చేస్తా ఉన్నారు రైతును ఏ విధంగా దోచుకుంటున్నారో ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాలి ఒక కింటాకి ఖర్చు ?50 నుండి 65 రూపాయల ఖర్చు వస్తున్నది సిపిఎం పార్టీగా మేము చెప్పదలుచుకున్నది ప్రభుత్వానికి ఒక్కటే ఏ ఖర్చు లేకుండా రైతు నుండి ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పేసి సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది ఒకపక్క అకాల వర్షాలు పడుతూ రైతుబిక్కుబిక్కుమంటుంటే నెల రోజులు ఉండి కల్లాలలో కాంటాలు కాక ధాన్యం కావాలి. రైతు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి లారీలను అదనంగా పంపించి ఎగుమతులు చేసి రైతులకు ఐకెపి సెంటర్లో కనీస వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని సిపిఎం పార్టీ గుర్తు చేస్తా ఉంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య రై సంఘం మండల కార్యదర్శి కడారి లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మిట్టపల్లి లక్ష్మి సిపిఎం పార్టీ మండల నాయకులు చిత్తలూరు సోమయ్య రైతు సంఘం నాయకులు దూపటి రాములు శీను రమేషు లాలు తదితరులు పాల్గొన్నారు



## ఉగ్రదాడి.. బీజేపీ ఐటీ సెల్‌పై కేసు నమోదు!

గ్రవాద దాడి నేపథ్యంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని జతచేసి 'రాహుల్ గాంధీ దేశం విడిచి వెళ్ళిన ప్రతిసారీ స్వదేశంలో ఏదో ఒక దుష్టశక్తి బయటపడుతుంది' అని బిజెపి సోషల్ మీడియాలో రాసింది. ఈ పోస్ట్ సమాజంలో శాంతికి భంగం కలిగించే అవకాశం ఉందని, సమూహాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందంటూ, అలాగే రాహుల్ గాంధీ పరువుకు భంగం కలిగించే, అవమానకరమైన తప్పుడు సమాచారంతో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి చట్టవిరుద్ధమైన ప్రవర్తనకు పాల్పడిన బిజెపి కర్ణాటక ఐటీ సెల్ ఇంఛార్జ్, ఇతరులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధనంజయ్ పోలీసులను కోరారు. ఈ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ.. కశ్మీర్‌లో ఉగ్రవాద దాడి అంటే దేశంపై జరిగిన దాడి. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటానికి మేం ఐక్యంగా నిలబడతాం. దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైంది, పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది. కాబట్టి, మనం తగిన విధంగా ప్రతీకారం తీర్చుకోవాలి. ఈ విషయంలో మనమందరం ఒకటే. కేంద్ర ప్రభుత్వానికి అన్ని రకాల సహకారాన్ని అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జాతీయ స్థాయిలో ఏ రాజకీయ నాయకుడు ఉగ్రవాద దాడుల అంశాన్ని రాజకీయం చేయలేదు, కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచాడు. ఉగ్రవాదులను తరిమికొట్టాలి అని అన్నారు.

## చెరువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీలో గల కుమ్మరి కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరువు గేట్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రశాంత్ హిల్స్ కాలనీ వాసుల కృషి అభినందనీయం , కాలనీ వాసులు సమిష్టి కృషితో చెరువు ను పరిశుభ్రంగా ఉంచుకొని , గేట్ ను ఏర్పాటు చేసుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరీకరణ తో స్వచ్ఛమైన జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పని చేస్తున్నానని




ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, శేఖర్ రెడ్డి, ప్రభాకర్ , రాజు, పద్మ ,అమర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ క్రాంతి పథకం కేంద్రాలను సందర్శించిన ఏ పి ఎం..!

### మండల అధికారి ఏ పి ఎం మధుసూదన్







సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): –
తిరుమలగిరి మండల పరిధిలో మర్రి కుంట తండా గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ క్రాంతి పథకం ద్వారా కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధికారి ఏ పి ఎం ఎం మధుసూదన్ సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోళు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓ పీ ఎం ఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు గింజలు లేకుండా తేమశాతం వచ్చే విధంగా ఆరబోయాలని ఆయన చెప్పారు. ఐకెపి నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఐకెపి కేంద్ర నిర్వాహకులను సహించేది లేదని ఆయన హెచ్చరించారూ.

ఈ పరిశీలనలో సి సి ఆర్ విజయ లక్ష్మి, సి యాఫ్ బానోతు లక్ష్మణ్ నాయక్, సిబ్బందిలు ఇందిరమ్మ క్రాంతి పథకం కొనుగోలు నిర్వహ కమిటీ మెంబర్లు బానోతు భాస్కర్ నాయక్ శ్రీను నాయక్, ఆచ్చాలి రైతులు బానోతు లచ్చిరాం నాయక్, బోడియా, బాలాజీ, దేవా, వాలియా తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ మేడిపల్లి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవ నాదం గౌడ్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లోని పహల్ గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని గురువారం క్యాండిల్ ర్యాలీ ఉప్పల్ డిపో నుండి లయన్స్ క్లబ్ ఆఫీస్ కేఎల్ఎం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వేములనాదం గౌడ్, మరియు జనరల్ సెక్రెటరీ లయన్ పల్లె బాలరాజు గౌడ్, క్లబ్బు ఎక్స్టెన్షన్ క్లబ్బు చైర్ పర్సన్ లయన్ మరియాల అశోక్ , లయన్ సావిత్రి , లయన్ మనిచర్ల లావణ్య , లయన్ దుర్గా , లయన్ చందన పటేల్ , లయన్ మహేందర్ రావు ,లయన్ రవీందర్ రెడ్డి , లయన్ ప్రభాకర్ , లయన్ శ్రీనివాస్ గౌడ్ , లయన్ బింగి బిక్షపతి , లైన్ సందీప్ , మరియు, రాజు గౌడ్ ,పానుగంటి బృంధాకర్ గౌడ్ కే శైలజ గౌడ్ , పరమేశ్వరి గౌడ్ , విజయలక్ష్మి గౌడ్ , రేణుక యాదవ్ , అరుణ , స్వరూప , రేఖ , రవిశంకర్ , ఎస్పాల్ గిరి , ఎం సాయి ,అండ్ ఎం గణేష్ , ఏసురాజు, ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాండిల్ ర్యాలీ ని విజయవంతం చేశారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాలి
- ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను దేశం నుంచి తరిమేయాలి
- ఉగ్రవాద సంస్థలపై, పాకిస్తాన్ దుశ్చర్యలపై ఎలాంటి చర్యలు తీసుకున్నా కేంద్రానికి తమ సంపూర్ణ మద్దతు
- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




గచ్చిబౌలి, ఏప్రిల్ 24 (నమస్తే హైదరాబాద్) : దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగృతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట మీడియా పాయింట్ కు స్థలం కేటాయించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్

కాజిపేట్ ఏప్రిల్ 24 నమస్తే హైదరాబాద్ ఎప్పటినుండో మరుగున పడి ఉన్న కాజీపేట పట్టణ విలేకరుల కోసం సొంత భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. గతంలో ఈ స్థలం గురించి అప్పటి శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ కి ఈ స్థలాన్ని గురించి వివరించడం వారిని ప్రత్యేకించి స్థలాన్ని చూపించినప్పటికీ కూడా కేటాయింపుకు నోచుకోను సందర్భంలో తెలంగాణలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలకే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి స్థలం కేటాయింపును సాంక్షన్ చేసుకొని కాజీపేట మీడియా పాయింట్ కి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ఆర్డర్ కాపీని కాజీపేట తాత్కాలిక మీడియా పాయింట్లు విలేకరులకు అందజేయడం జరిగింది.



## పాలకుర్తి లో బి.ఆర్.ఎస్ నుంచి కాంగ్రెస్ లో కి భారీగా చేరికలు

నమస్తే హైదరాబాద్ : పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్య కడుతున్నారు. అందులో భాగంగా ఇవాళ గాంధీ భవన్లో పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీమతి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు ఏదో భ్రమలో ఉన్నారని.. అలాంటి ఆశలు వదులుకుంటే వారికే మంచిదని హితవు పలికారు. ఈ చేరికలు ఇంకా కొనసాగుతాయని, మరెందరో నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి ఘన స్వాగతం పలికిన దాస్యం విజయ్ భాస్కర్





కాజీపేట ఏప్రిల్ 24 (నమస్తే హైదరాబాద్ ): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ విచ్చేసిన సందర్భంగా బాపూజీ నగర్ చౌరస్తాలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ ఎమ్మెల్సీ శ్రీమతి కవిత ఘన స్వాగతం పలికి, బాణాసంచా పేల్చి పూలమాలతో సత్కరించి 100 కార్ల కాన్వాయ్ తో భద్రకాళి దేవాలయానికి చేరుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, దువ్వ నరేష్ మైలారం శంకర్ విజయ్ కుమార్ కోంద్ర శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు.

నమస్తే హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణం అమలు చేయడానికి హన్మకొండ లోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని వరంగల్, హన్మకొండ జిల్లాల కు చెందిన వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు బ్యాంకర్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమం లో బల్దియా అదనపు కమిషనర్ జోనా ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సురేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఎల్డిఎం రాజు, బల్దియా డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్న, రాణి, రాజేశ్వర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్, ఎంపీడీవోలు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.

- దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నాలకు బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.
- రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.

**నమస్తే హైదరాబాద్ : ఖిల్లా వరంగల్ పాక్స్ వారి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటా కు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25 లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో





పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారు లకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.

అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉ ంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు



కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉ ండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మెన్ కేడల జనార్ధన్, కార్పొరేటర్లు అరుణ - విక్టర్, జలగం అనిత - రంజిత్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా పర్యటన

### ఫామాయిలు తోట ల ను వ్యవసాయ శాస్త్ర వేత్తలతో కలసి ఆయిల్ పామ్ తోటల రైతులకు చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పలు సూచనలు



నమస్తే హైదరాబాద్ : భద్రాద్రి కొత్తగూడెం,జిల్లాలోని అశ్వరావుపేట మండలం వాగు వడ్డే గూడెం,గంగారం గ్రామాలలోని పలువురు రైతులు సాగు చేస్తున్న పామయిల్ తోటలను గురువారం తెలంగాణా ఆయిల్ ఫెడ్ చైర్మన్ సందర్శించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలసి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రైతుల సమక్షంలో పామాయిల్ తోటలను పరిశీలన చేసి సాగు లో వచ్చే సమస్యలు, చీడ వంటి ఇతర సమస్యలకు శాస్త్ర వేత్తలతో కలసి పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వెంట ఆయిల్ ఫెడ్ సింబంది డిప్యుటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి హేయమైన చర్య

ఉగ్ర దాడి హేయమైన చర్య అని బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. ఉగ్రదాడికి నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద పాకిస్థాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అదే విధంగా జడ్చర్లలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాలిక్ షాకీర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి, ర్యాలీ నిర్వహించారు. ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కొ వ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. జడ్చర్ల సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నివాళి అర్పిం చారు. రాజాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. హన్వాడ మండలం నాయి నోనిపల్లిలో యువకులు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి నివాళి అర్పించారు. మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో తపస్ జిల్లా అ?ధ్య క్షుడు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. జిల్లా ప్రధాన కార్యద ర్శి బాబునాయుడు, రాజ్‌మోహన్, శ్రీనివాస్‌గౌడ్, కర్ణాకర్‌గౌడ్, నాగ రాజు, మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.

# గాంధీజీ ఐడియాలజీని ముందుకు తీసుకుపోవడానికి, అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి

- బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుంది.
- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.
- ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరూ ముందుకు రావాలి.



నమస్తే హైదరాబాద్ : ఈ రోజు...వరంగల్ జిల్లా, గిసుగొండ మండలం,కోనైనాకుల గ్రామములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు...! జై భీమ్...!! జై సంవిదాన్...!!! అభియాన్



కార్యక్రమములో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ %ఒ% గిసుగొండ మండల కోఆర్డినేటర్ నరుకుడు వెంకటయ్య మరియు మాజీ ఎంపీపీ బీమాగోని సౌజన్య,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల పెల్లి శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య,మాట్లాడుతూ:- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడు పై ఉంది ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ %ఒ% గిసుగొండ మండల కోఆర్డినేటర్ నరుకుడు వెంకటయ్య మరియు మాజీ ఎంపీపీ బీమాగోని సౌజన్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. భారత ప్రజలు అహింస, శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని గాంధీజీ ఐడియా లజీని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న కుట్రల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని అన్నారు

గాంధీజీ ఐడియా లజీని ముందుకు తీసుకుపోవడానికి మరియు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు.

జై భీమ్ అని అనడం ఈ రోజుల్లో బాగా ఫ్యాషన్ అయిపోయిందని అన్నిసార్లు జై భీమ్ అనే బదులు ఆ భగవంతున్ని తలిస్తే విముక్తి అయిన లభిస్తుందని కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను మరియు భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు అమిత్ షా క్షమాపణలు చెప్పకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం అమిషా మాటలను బలపరిచే విధంగా అమీషాపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై దేశ ప్రజల్లో అవగాహన కల్పించడానికే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడానికి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు దేశంలోని బిజెపి వంటి విచ్ఛిన్నకర శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చడానికి చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగింది. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏడాది కాలం పాటు రిలే నిరాహార దీక్షలు పాదయాత్రలు చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపెల్లి శ్రీనివాస్,నియోజక వర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి మార్కెట్ డైరెక్టర్ ఆకుల దుర్గా ప్రసాద్,,మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు లావిడ్యా రాజన్న, కూసం రమేష్,దూల వెంకన్న, పత్తి పాక రవీందర్ , సాయిలి ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ వంకుడోత్ మనిగోపల్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ నాగారాపు స్వామి, నంది రామ్ నాయక్ తండా, దాస్రు తండా,విశ్వనాథ పురం, కొమ్మాల,అనంతారాం గ్రామాల అధ్యక్షులు భూక్యా రాంబాబు, వాంకుడోత్ రమేష్,మాలోత్ బద్రు ఈ ర్ల ప్రవీణ్ ,సతీష్ చెవుల నాయక్ లు పాల్గొన్నారు.

## రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున శర్మ ఆర్థిక సహకారంతో దీనమ్మ ఆశ్రమంలో అన్నదానం.



నమస్తే హైదరాబాద్ : మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాథ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో రాజుపాలెం మండల విద్యాశాఖ అధికారి బి మల్లికార్జున శర్మ గారి ఆర్థిక సహకారంతో ఆశ్రమం లో ఉన్న చిన్నారులకు వృద్ధులకు ఆయన చేతి మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ మండల విద్యాశాఖ అధికారి రాజకుమారి రాజుపాలెం విద్యాశాఖ అధికారి 2 నరసరావువీరమ్మ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకర్రావు ఎమ్మెస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు సి ఆర్ పి కోటేశ్వరరావు రాజుపాలెం విద్యాశాఖ ఆఫీసు అటెండర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## కాపు నాడు కార్యవర్గ నియామకం ఘనంగా నిర్వహించారు



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేటలోని సాయిబాబా గుడి కళ్యాణ మండపం లో పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు, సత్తెనపల్లి మరియు గురజాల నియోజకవర్గాల్లోని కాపునాడు, మహిళా కాపునాడు మరియు యువ కాపునాడు కార్యవర్గ నియామక సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం మరియు రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు మరియు సీనియర్ పాత్రికేయులు లక్ష్మీశెట్టి పార్థసారధి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అచ్చంపేట మండల కాపునాడు, యువ కాపునాడు, మహిళా కాపునాడు మరియు కాపునాడు రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ నాయకులు హాజరై కార్యవర్గ నియామక సమావేశం జయప్రదంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాపునాడు అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## గోవిందమ్మకు నివాళు లర్పించిన మద్దిరాల గంగాధర్

నమస్తే హైదరాబాద్ : : నాయి బ్రాహ్మణ బీసీ మహిళ గోవిందమ్మ చనిపోవడం బాధాకరం అని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు మండల పరిధిలోని75 తాళ్లూరు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ మహిళా సంఘం నాయకురాలు మునగోటి గోవిందమ్మ 75 సంవత్సరాలు అనారోగ్యముతో గురువారం మృతి చెందగా ఆమె భౌతికయానికి పూలమాలలతో నివాళులు అర్పించారు సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పాల్గొని గోవిందమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం గంగాధర్ మాట్లాడుతూ గోవిందమ్మ మృతి చెందటం నాయి బ్రాహ్మణ సంఘానికి తీరని లోటని వారి కుటుంబానికి నాయి బ్రాహ్మణ సంఘం అండగా ఉంటుందని ఆయన అన్నారు అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు సంఘం నాయకులు మార్కాపురం బాజీ హుస్సేన్ ప్రసాదు బ్రహ్మేశ్వరరావు చిరంజీవి శ్రీనివాసరావు సామ్రాజ్యం చంద్రావతి లీలావతి శివ లీల తదితరులు నివాళులర్పించారు



## సిమెంట్ రోడ్డును పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ నుండి మహాలక్ష్మి చెట్టు దగ్గరకు వేసిన సిమెంట్ రోడ్డును గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం పరిశీలించి రోడ్డు పనులు నాణ్యత గురించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు వీరయ్య చౌదరి, మోహన్ మురళి, శ్రీనివాస్, పెదకూరపాడు నియోజకవర్గ పంచాయతీరాజ్ డిఇ దేవరపల్లి అరుణ్ భాస్కర్ వాణినాథ్, ఏఈ రమేష్, బురాన్ తదితరులు పాల్గొన్నారు

## తెల్లవారుజామున తెరిచి ఉన్న కోదాడ జీఎస్టీ కార్యాలయం




నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల జీఎస్టీ కార్యాలయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో తెరిచి ఉంది. జీఎస్టీ కార్యాలయం పనిచేసే గంటల సమయం ముగిసిన తర్వాత సాయంత్రం మూసివేసిన కార్యాలయం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో తెరిచి ఉండటంపై పలు అవమానాలకు తావిస్తుంది. కార్యాలయం సంబంధిత అధికారి ఓ ప్రైవేటు వాహనంలో ఆ సమయంలో కార్యాలయానికి వచ్చారని తెలుస్తుంది. అంత ముఖ్యమైన పని తెల్లవారుజామున చేసే పని ఆ కార్యాలయంలో ఏముంది అని పలువురు పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏమైనా తనిఖీలు చేయాల్సి ఉంటే ప్రభుత్వ వాహనంలో అధికారి రావాలి కానీ ప్రైవేటు వాహనంలో అది కూడా సిటిఓ ఆన్ గౌట్ అని పెట్టుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం టాక్స్ ప్లేట్ వాహనాలు వాడవలసిన అధికారులు తమ సొంత వాహనాలు పెట్టుకుని ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయం పనిచేసే సమయంలో ఓ లారీ ఆగి ఉండటం లారీకి సంబంధించిన వ్యక్తులు కార్యాలయంలో ఉన్నారని అసలు కార్యాలయంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయమై జెసి ఆఫీసు నల్గొండ, కమర్షియల్ ట్యాక్స్ వారిని వివరణ కోరగా వాహనానికి సంబంధించి అధికారి తిరిగె%శీ%దుకు మేము నెల, నెల బిల్లులు , చేస్తున్నామని తెలిపారు. ఏమైనా సమాచారం కావాలంటే మీరు స్థానిక సీటిఓ ఆఫీస్ లోనే సంప్రదించాలని వారు అన్నారు.

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అత్యధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం పొందుతున్నారు

## పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్

నమస్తే హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో నేడు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణానికి చెందిన తమ్మిశెట్టి రామకృష్ణ కు రూ 35000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,ఏరియా వాసులు నేపాల్, పాలకూరి లాలు సమక్షంలో లబ్ధిదారులకు చెక్కు అందజేసినారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ
తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా కార్పొరేట్ హాస్పటల్లో కూడా నాణ్యమైన వైద్య సదుపాయం పొందుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని.దానితోపాటు అత్యవసర చికిత్సలు అవసరమైన సందర్భంలో ఎల్ వో సి సిస్టంలో కూడా పేదవారి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తూనే.సొంత ఖర్చులతో వైద్య సాయం పొందిన కూడా వారికి ఆర్థిక భరోసా కల్పించుటకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా ఆర్థిక సహాయం అందజేస్తూ ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అండగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టిన తర్వాత స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం కంటే అత్యధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం పొందుతున్నారని తెలియజేశారు




## వెయిట్ లిఫ్టింగ్ లో బహుమతులు పొందిన కె.ఆర్. ఆర్. డిగ్రీ విద్యార్థినిలు

## విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల కే ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు హైదరాబాదులోని రామంతపూర్ లో ఈనెల 19, 20వ తేదీల్లో జరిగిన తెలంగాణ ఇంటర్ డిస్టిక్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్- 2025 లో భాగంగా కే విజయ 52 వ కేటగిరిలో 130 కేజీలు, ఏ లక్ష్మీ ప్రసన్న 49వ కేటగిరిలో 120 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగాల లో పాల్గొని మొదటి స్థానం సాధించి రెండు బంగారు పతకాలు సాధించారు. గురువారం కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ లో బహుమతులు పొందిన ఇద్దరు విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి, అధ్యాపక



బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడా పోటీల్లో రాణించాలని ప్రిన్సిపల్ హర్షా రాణి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు డాక్టర్ బి సైదిరెడ్డి, జి. సైదులు, ఎస్.ఎం. రఫీ, టి. రాజు, కేలోతు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్విమ్మింగ్ అవకాశం !కమిషనర్ కే అనూష



నమస్తే హైదరాబాద్ :
కందుకూరు, ఉప్పు చెరువు లో పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ ఫుల్ నందు ఈనెల 28వ తేదీ నుంచి ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు స్విమ్మింగ్ చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈత నేర్చుకునే ఆసక్తి గల మహిళలకు మాస్టర్ ట్రైని దాసరి లక్ష్మీ దుర్గ చే ట్రైనింగ్ ఇస్తామని పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని ఆసక్తిగల మహిళలు మున్సిపల్ కార్యాలయము , స్విమ్మింగ్ పూల్ వద్ద కౌంటర్ లలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనిఆమె సూచించారు.

# ప్రత్యేక అభినందనలు

## అభినందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు








నమస్తే హైదరాబాద్ : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) చైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడు గారిని కలిసి అభినందించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నాయుడు గారు మరియు మా తండ్రి గారు బిహెచ్ఇఎల్‌లో సహచరులు మరియు ఆయన చాలా దశాబ్దాలుగా మాకు సన్నిహిత కుటుంబ స్నేహితుడు.

నాయుడు గారు టిటిడిలో అనేక సానుకూల పరిణామాలను వెలుగులోకి తెస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది.

గౌ.శ్రీ, కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు.

# నూతన పట్టు వస్త్రలంకరణ వేడుకలు

## పాల్గొని ఆశీర్వదించిన కీసర సంతోష్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుణగంటి భాస్కర్ గౌడ్ గారి కుమారుడు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన మోతె మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు, పెద్దలు, బంధుమిత్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు

నమస్తే హైదరాబాద్ : భారతదేశంలో ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అసువులుబాసిన కావలి వాసి మధుసూదన్ భౌతికకాయానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. పట్టణంలోని మధుసూదన్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు గురువారం ఆయన కుటుంబ సభ్యులఇంటికి వెళ్లి పరామర్శించారు, ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. సోమిశెట్టి మధుసూదన్ రావు భౌతిక కాయం వద్ద శోకతప్త హృదయాలతో ఘన నివాళులర్పించారు. మధుసూదన్ భార్య, పిల్లలతో ఉగ్రవాదుల దాడి విషయాలను అడిగి తెలుసుకుని వారు ఆ సమయంలో అనుభవించిన మానసిక క్షోభ, దయనీయ పరిస్థితుల పట్ల ఆవేదనతో చలింపోయారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇది అత్యంత హృదయ విదారక సంఘటన అని, భారతదేశం దీనిని మరచిపోదన్నారు. బాధిత కుటుంబ సభ్యుల బాధ, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేనిదిగా పవన్ భావోద్వేగంతో మాట్లాడారు. సంఘటననుతలుచుకుంటుంటే తన కడుపు

రగిలిపోతుందని ఆవేదనకు గురయ్యారు. పర్యాటకులను మీది ఏ మతం అని, ఏ ధర్మం ఆచరిస్తారని అడిగి మరి ఉగ్రవాదులు ఘోరంగా, కిరాతకంగా చంపేశారన్నారు. బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వడానికో.. ఇక్కడికి రాలేదని ఆ కుటుంబాలకు, ఆ బిడ్డలకు తోడుగా ఉంటామని భరోసా కల్పించేందుకే వచ్చినట్లు పవన్ చెప్పారు. గత పదేళ్లుగా కాశ్మీర్లో ప్రశాంత వాతావరణం ఉందని.. ఈ భరోసాతోనే పర్యాటకులు కాశ్మీర్ అందాలను చూసేందుకు వెళుతున్నారని చెప్పారు. 1986-89 మధ్యకాలంలో సినిమా షూటింగ్ ల కోసం తను కాశ్మీర్ కు ప్రతి సంవత్సరం వెళ్లే వాడినని, అక్కడ పరిస్థితులు తనకు బాగా తెలుసు అన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితిలే పునరావృతం కావడం చాలా బాధాకరంగా పవన్ అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు పవన్ చెప్పారు. ఉగ్రవాదుల అణచివేతకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని పవన్ అన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 28 మంది భారతీయులను ఎక్కడికక్కడ పేర్లు అడిగి మరీ ఉగ్రవాదులు పాశవికంగా చంపడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. పేర్లు అడిగి చంపడం మీ నాయకులకు చెప్పుకోండి, మీ ప్రధానమంత్రిగా చెప్పుకోండి అని దారుణంగా చంపడం పిరికిపందల చర్యగా మంత్రి ఆనం అన్నారు. ప్రపంచ దేశాలన్నీ నేడు భారతదేశం వైపు చూస్తున్నాయని, ఈ ఉగ్రవాద సంస్థలను అణిచివేయడానికి మేము తోడుగా ఉన్నామని చెప్పి అన్ని దేశాలు ఒక తాటిపైకొస్తున్నాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు (ఒకరు విశాఖపట్నం నుంచి మరొకరు కావలి) నుంచే చనిపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు.

మధుసూదన్ పార్థివ దేహం కావలికి వచ్చినప్పటి నుంచి జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడే ఉందన్నారు. ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. శాంతి సామరస్యానికి ప్రతిరూపమైన ఈ భారతదేశంలో ఇటువంటి దేశంలో ఈ ఉగ్రవాద చర్య హేయమైన చర్యగా మంత్రి ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఇటువంటి ఘటనలనూ ఎవరు సమర్థించరన్నారు. ఈ దురదృష్టకరమైన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా మేమున్నామంటూ భరోసా ఇస్తున్నాయని చెప్పారు.

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్ కుటుంబం నెల్లూరులో మా పక్క వీధిలో ఉండే వారని, వారి కుటుంబంతో తమకు మంచి అనుబంధ ఉందని మంత్రి ఆనం చెప్పారు. మధుసూదన్ ను కోల్పోవడం తమ కుటుంబంలో వ్యక్తిని కోల్పోయినట్లుగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. మధుసూదన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయలు ప్రకటించినట్లు మంత్రి చెప్పారు. మధుసూదన్ కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏప్రిల్ 22 దేశ చరిత్రలో ఒక





చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. దేశంలో సమర్థవంతమైన నాయకత్వంలో గత పదేళ్లుగా జమ్మూ కాశ్మీర్ ప్రశాంతంగా ఉందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం పేరుతో అత్యంత పాసవికంగా వ్యవహరించడం 145 భారతీయుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. సమాచారం తెలిసిన కొన్ని గంటల్లోనే సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వెంటనే తిరిగి వచ్చేసారని, హోం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ పెళ్లి పరిస్థితిని సమీక్షించారని సత్య కుమార్ చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా ఉంటాయని, వారి బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలిలో ఇదొక బ్లాక్ డే గా ఎమ్మెల్యే అన్నారు. పేద కుటుంబం నుంచి ఉన్నతంగా ఎదిగి మంచి వ్యక్తిత్వం గల మధుసూదన్ మృతి చెందడం దురదృష్టకరమన్నారు. భార్య, బిడ్డల కళ్ళముందే ఇలాంటి ఘటన జరగడం.. వారి ఆవేదన, బాధ వర్ణనాతీతమన్నారు. భారతీయులందరూ దేశానికి మద్దతు పలకాలన్నారు. కులమత రాజకీయాలు పక్కన పెట్టి అందరం ఏకమవుదాం ఉగ్రవాదులను అంతమొందిద్దామవి పిలుపునిచ్చారు. దేశ రక్షణ, భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ప్రజలందరూ అండగా నిలబడుతామని చెప్పారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇది పిరికిపందల చర్య అని చెప్పారు. ఈ కిరాతకు ఘటనకు సంబంధించి కనీసం పాకిస్తాన్ సరైన పద్ధతిలో సానుభూతి కూడా తెలపలేదని సోమిరెడ్డి మండిపడ్డారు. ఇలాంటి కిరాతకమైన ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను వదిలి ప్రసక్తే లేదని భారత్ జోలికి వచ్చిన వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని సోమిరెడ్డి అన్నారు.

కన్నీటి వీడ్కోలు మధ్య మధుసూదన్ అంతిమయాత్ర

– అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు సత్య కుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్

కావలి ప్రజలు, బంధువులు, మిత్రులు వెంటరాగా మధుసూదన్ రావు అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు. మధుసూదన్ రావు అమర్ రహే అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కావలి పట్టణవాసికి కన్నీటితో వీడ్కోలు పలికారు. మంత్రులు సత్య కుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ అంత్యక్రియల్లో పాల్గొని పాడెను మోశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఆర్డీవో వంశీకృష్ణ, అధికారులు, పోలీసులు ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు.

# దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీస్తున్న వేటపాలెం ఎంపీడీవో - సయ్యద్ అమీర్ హంజా, షేక్ కాలేశా



నమస్తే హైదరాబాద్ : ప్రకాశం జిల్లా ఒంగోలులో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఉప కార్య నిర్వహణ అధికారి బి. బాలమ్మ కలిసి వేటపాలెం మండల %వీూ.ఐ.ూ. వీ%. రాజేష్ బాబు వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విచారించి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకొవలని కోరిన మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ జరుపుతున్నారు దానిలో భాగంగా వేటపాలెం మండలంలోని వివిధ కేటగిరీల వారీగా ఉన్న శారీరక, అంధులు, బధిరులు, మరియు మానసిక దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియను జరిపించుటకు ఆదేశించి ఉన్నారు ఆ క్రమంలోనే ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలకు హాజరు కమ్మని నోటీస్ ఇవ్వటం జరుగుతుంది అయితే తేదీ.23.04.2025 న కొత్తపేటలోని ఒక దివ్యంగా సోదరికి ఉదయం సచివాలయం నుండి ఒక ఫోను ద్వారా మీరు 9 గంటలకు చీరాల ఏరియా వైద్యశాలలో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరవ్వాలని దానికి



సచివాలయం దగ్గరకు వచ్చి నోటీస్ తీసుకువెళ్లాలని చెప్పడం జరిగింది. తొమ్మిది గంటలకు హాజర అవ్వాలి అని చెప్పి 10 గంటలకు ఫోను ద్వారా తెలపటం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే ఈ నోటీసు ఇచ్చినది వేటపాలెం ఎంపీడీవో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులు ముందుగా దివ్యాంగులకు నోటీసులు ఇవ్వమని ఆదేశాలు ఉన్న అప్పటికప్పుడు నోటీస్ ఇచ్చి దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురి చేస్తున్నారు ఒక్కో సచివాలయం వారైతే అసలు సమాచారాన్ని ఇవ్వడం లేదు దీనిని పర్యవేక్షించాల్సిన వేటపాలెం ఎం.పీ.డీ.వో రాజేష్ బాబు దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు గతంలో కూడా కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులకు 5% రిజర్వేషన్‌లి అమలుపరచమని ఆదేశాలు ఉన్న ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా వారికి నచ్చిన వారికి రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఎంపీడీవో మీద వెంటనే చర్యలు తీసుకోవాలని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు వారి ఆత్మ గౌరవాన్ని, హక్కులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. కలిసిన వారిలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, మదర్ తెరిసా బాపట్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్. రసూల్, బా ణావత్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# సినిమా




## వాడు నా ఫస్ట్ ఫ్రెండ్..

టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తున్న విషయం తెలిసిందే.. కానీ ఈ యంగ్ డైరెక్టర్ మాత్రం ఆ సినిమాల జోలికి పోకుండా తాను నమ్ముకున్న కథతో లోకల్ గానే ఓ రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు. ఇక రీసెంట్ గా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం థియేటర్స్ దగ్గర క్యూ కట్టారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా వెంకీ కెరీర్ లో భారీ కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా నిలిచింది.ఇక అనిల్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా మారిన తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. పటాస్ సినిమాతో అనిల్ డైరెక్టర్ గా మారాడు. ఈ సినిమా విడుదలై ఇటీవలే 10 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ 10ఏళ్లలో అనిల్ ఫ్లాప్ అంటూ ఎరుగకుండా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. పటాస్, సుప్రీమ్., రాజా ది గ్రేట్,సరిలేరు నీకెవ్వరు, ఎఫ్ 2, ఎఫ్ 3, భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో భారీ హిట్స్ అందుకొని దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే అనిల్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

ఆ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కమెడియన్ సప్తగిరి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పారు. అంత బెస్ట్ ఫ్రెండ్ కు తన సినిమాలో ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో కూడా చెప్పారు అనిల్. సప్తగిరి ఫోన్ చేసి తన సినిమాలో ఒక్క సీన్ రెండు సీన్స్ అయితే నేను చేయను అని అంటాడు. సరే రా ఫుల్ లెన్త్ క్యారెక్టర్ నీకు తగ్గది దొరికితే చేద్దాం లే అని నేను అన్నాను. కానీ ఇప్పటి వరకు అది కుదరలేదు. అదే వాడు ఒకటి రెండు సీన్స్ అయినా పర్లేదు అంటే.. వాడికి కోసం ఓ మంచి కామెడీ సీన్స్ చేసేవాడిని అని సరదాగా చెప్పుకొచ్చారు అనిల్. అలాగే సప్తగిరి నేను చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్స్ గా ఉన్నప్పటి నుంచి మేము మంచి ఫ్రెండ్స్ అని అనిల్ తెలిపారు.



## వేసవిలో తప్పక తినాల్సిన ఆరోగ్యకరమైన పండు ఇది..!



స్ట్రాబెరీ రూపంలో అందంగా మెరిసిపోయే లిచీ పండ్లు భలే రుచిగా ఉంటాయి. కేవలం రుచిలో మాత్రమే కాదు.. లిచీ పండ్లు ఎన్నో పోషకాలతో నిండి ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో విటమిన్స్, ఖనిజాలకి గొప్ప మూలం అని చెబుతున్నారు. ముఖ్యంగా వేసవిలో నీటిశాతం అధికంగా ఉండి, జ్యూసీగా ఉండే లిచీ తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ పండు ఎంత రుచికరమైనదో అంతే ఔషధ గుణాలతో నిండి ఉంటుందని చెబుతున్నారు. మరి ఈ లిచీ పండ్ల ప్రత్యేకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

వేసవిలో వచ్చే చాలా రకాల పండ్లలో లిచీ కూడా ఒకటి. అధిక నీరు, జ్యూస్ ఎక్కువగా ఉండే లిచీ పండ్లను తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది జీవక్రియను బలపరుస్తుంది. ఇది త్వరగా పొట్ట నిండుగా ఉండేలా చేస్తుంది. ఫలితంగా బరువును తగ్గిస్తుంది. లిచీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. లిచీలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. లిచీలోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను నివారిస్తుంది.

లిచీ తక్కువ కేలరీలు కలిగిన పండు. దీంతో ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు, లిచీ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. నరాల సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండెను ఆరోగ్యం ఉంచేందుకు అవసరమైన పాలిఫినాల్స్ లిచీలో అధికంగా ఉన్నాయి. పాలిపినాల్స్ క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా అరికడతాయి. ఈ పండ్లను తరచూ తినటం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ సమస్య ఉండదని చెబుతున్నారు. తెల్ల రక్త కణాల పనితీరును మెరుగు పరిచేందుకు లిచీ సహకరిస్తుంది. శరీరంలోని బాక్టీరియాలు, వైరస్‌లను నాశనం చేస్తుంది.లిచీలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, వీటిని ఖాళీ కడుపుతో అస్సలు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే, పచ్చిగా ఉండే లిచీ పండ్ల జోలికి అస్సలు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. లిచీ పండ్లు కొన్నిసార్లు కొన్ని ఇబ్బందులను కలిగిస్తాయని చెబుతున్నారు.

## రూ.345తో 60 రోజుల వ్యాలిడిటీ.. ఉత్తమ రీఛార్జ్ ప్లాన్స్..!



మీరు తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.చౌకైన 60 రోజుల ప్లాన్‌లు

మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే రోజువారీ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

బీఎస్ఎన్ఎల్ రూ.345 ప్లాన్దీూచీూ% రూ.345 ప్లాన్‌లో మీరు పూర్తి 60 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ ప్రతిరోజూ 1%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూమీూ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.5.75.

ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్:ఎయిర్‌టెల్ ఈ రూ.619 ప్లాన్ 60 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2.5%+దీ% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, 60 రోజుల చెల్లుబాటుతో ఉన్న ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత %ూమీూ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది.

ఎయిర్‌టెల్ రూ.649 ప్లాన్ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 56 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత %ూమీూ%ల ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2%+దీ% డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

బీఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్%దీూచీూ% రూ.347 ప్లాన్ కూడా మీకు ఉత్తమ ఎంపిక. ఈ ప్లాన్‌లో మీకు 56 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీనితో పాటు మీరు ప్రతిరోజూ 2%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూమీూ%ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

జియో రూ.579 ప్లాన్జియో ఈ ప్రీపెయిడ్ ప్లాన్ రోజుకు 1.5 %+దీ% డేటా ప్రయోజనంతో వస్తుంది. మీకు 56 రోజుల వరకు చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు ఉచిత కాలింగ్, రోజుకు 100 %ూమీూ%లు కూడా లభిస్తాయి. దీనితో పాటు, జియో ఈ ప్లాన్‌లో జియో యాప్ ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 10.

## సిక్సర్ల కింగ్ రికార్డును బద్దలు కొట్టిన హిట్ మ్యాన్!

టీ20 ఫార్మాట్‌లో ముంబై ఇండియన్స్ తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రోహిత్ శర్మ కొత్త చరిత్ర సృష్టించాడు. జయదేవ్ ఉనద్కట్‌పై ఒక సిక్స్ కొట్టి, తనే ముంబై తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు రోహిత్ ముంబై తరపున మొత్తం 259 సిక్సర్లు బాదాడు, అందులో ఐపీఎల్‌తో పాటు ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. దీంతో అతను గతంలో 258 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్న కీరన్ పొలార్డ్‌ను అధిగమించాడు. ఈ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 127 సిక్సర్లతో మూడవ స్థానంలో ఉండగా, హార్దిక్ పాండ్యా 115 సిక్సర్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఐదవ స్థానంలో 106 సిక్సర్లతో ఇషాన్ కిషన్ ఉన్నాడు, అయితే ప్రస్తుతం అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు.రోహిత్ శర్మ ఇప్పటివరకు 12,000కి పైగా టీ20 పరుగులు సాధించడంతో పాటు, వరుసగా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడుతూ, తన ఫామ్‌కి తిరిగి వచ్చినట్టు చూపించాడు. అతని ఫామ్ ముంబై ఇండియన్స్ జట్టును తిరిగి ట్రాక్‌లోకి తీసుకొచ్చింది. ఈ సీజన్‌లో వరుసగా 4 విజయాలు నమోదు చేసిన ముంబై జట్టు, ఇప్పుడు చాలా ప్రమాదకరంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ మాజీ కెప్టెన్‌గా జట్టును నడిపిస్తూ నాలుగో విజయాన్ని కూడా సాధించాలని చూస్తున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈసారి కూడా ఐపీఎల్ 2025 ప్లేఆఫ్‌ల రేసులో శక్తివంతంగా కనిపిస్తోంది.హైదరాబాద్‌లో జరిగిన %ూ=ు జం వీ×% మ్యాచ్‌లో ముంబై జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మ్యాచ్ ఆరంభం నుంచే %వీ×% కొత్త బాల్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. ట్రెంట్ బౌల్ట్ తన నాలుగు వికెట్లతో విజయం పునాది వేసాడు. %ూ=ు% జట్టు కేవలం 40 పరుగుల లోపే ఐదు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో వేగంగా పైకి ఎగబాకుతోంది. రోహిత్ శర్మ సాధించిన ఈ రికార్డు, అతని ఫామ్, జట్టు విజయాలు. ఇవన్నీ కలిసి ముంబై ఇండియన్స్‌ను ఐపీఎల్ 2025లో తిరిగి పవర్‌ఫుల్ కంటెండర్‌గా నిలబెట్టాయి.గత ఐపీఎల్ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన %ూ=ు%, ఈ సారి దూకుడు విధానాన్ని ఉపయోగించి మ్యాచ్‌లు ఆడటంతో, అనేక సమస్యలకు గురైంది. వాంఖడేలో %వీ×% చేతిలో ఓడిన తర్వాత హోమ్ గ్రౌండ్ అయిన హైదరాబాద్‌లో తిరిగి గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, ఆట మొదలైన వెంటనే పరిస్థితులు పూర్తిగా %ూ=ు% దెబ్బతిన్నట్లు కనిపించాయి. మొదటి 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోవడం వారి పతనానికి అద్దం పట్టింది. హెన్రిచ్ క్లాసెన్ మరియు అభినవ్ మనోహర్ లాంటి ఆటగాళ్లు కొన్ని విలువైన పరుగులు చేసినప్పటికీ, మొత్తంగా %ూ=ు% జట్టు కేవలం 143 పరుగులకే పరిమితమైంది. ఇదే సమయంలో %వీ×% బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చూపిస్తూ, కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించారు. ఈ ఓటమితో %ూ=ు% ప్లేఆఫ్స్ రేసులో మరింత వెనుకపడిపోయింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..